సమస్యలు డంపింగ్

- ప్రజారోగ్యానికి పొంచి ఉన్న ముప్పు
- కాలుష్యం కాటుకు గురవుతున్న 'దుర్గం' ప్రజలు
- ముంపు ప్రాంతాల్లో డ్రైయినేజీ సమస్య
- గత కౌన్సిల్ మీట్‌లో చర్చించిన అంశాలకు పరిష్కారం ఏదీ?
- ఈ కౌన్సిల్‌లోనైనా సమస్యలపై చర్చించేరా?


రాయదుర్గం పట్టణానికి ఆనుకొని శాంతినగర్‌లో ఉన్న డంపింగ్‌యార్డు

రాయదుర్గం: 'దుర్గం'లో సమస్యలు డంప్ అయ్యాయి. పట్టణ ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే చెత్త (డంపింగ్‌యార్డు) సమస్యను మున్సిపల్, రెవెన్యూ అధికారులు పరిష్కరించడంలేదు. దీంతో ప్రజలు కాలుష్యం కాటుకు గురవుతున్నారు. ప్రతి మున్సిపల్ కౌన్సిల్‌మీట్‌లో పాలకపక్షం ఈ సమస్యను లేవనెత్తినా రికార్డుల్లో రాసుకోవడం తప్ప.. పరిష్కారం చూపలేదు. దీంతో డంపింగ్‌యార్డులో చెత్త అంటుకొని పొగ కమ్ముకుంటుండడంతో పట్టణ ప్రజలతోపాటు బళ్లారి రోడ్డులోని శాంతినగర్ వాసులు అవస్థలు పడుతున్నారు. కాలుష్యంతో చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడేవారు అవస్థలు పడాల్సి వస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో డంపింగ్‌యార్డును మల్లాపురం లేఔట్ అవతల కొండ ప్రాంతం వద్దకు తరలించేందుకు స్థలాన్ని పరిశీలించారు. అయితే సాధారణ ఎన్నికలు రావడంతో ప్రక్రియ ఆగిపోయింది. తర్వాత అధికారంలోకొచ్చిన కూటమి ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టి సారించాల్సి ఉన్నా.. పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి.

రాయదుర్గం పురపాలక సంఘం పరిధిలోని 32 వార్డులు 75 వేల మంది జనాభా ఉంది. సరిపడా డ్రైనేజీలు, రోడ్లు లేవు. పట్టణంలోని రామస్వామి వీధి, కొలిమివీధి, మధుటాకిస్ ఏరియాతో పాటు తదితర ప్రాంతాలు వర్షం కురిస్తే చాలు నీటమునుగుతాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసింది. నిధులలేమితో పట్టణంలో జరగాల్సిన అభివృద్ధి కుంటుపడుతోంది. ఎస్ఎస్ ట్యాంకులో నిండుగా నీరున్నా మూడు నుంచి ఐదు రోజుల కోసారి తాగునీరు విడుదలవుతోంది. పట్టణంలోని పలు కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మించాల్సి ఉంది. రోడ్ల వెంట పశువులు, వీధుల్లో కోతులు, కుక్కలు, పందులు గుంపులుగా ఉంటూ స్థానికులపై దాడులు చేస్తున్నాయి. దోమల బెడద అధికంగా ఉంది. సభ్యులు కూడా కౌన్సిల్‌లో తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాల్సి ఉంది.

భూకబ్జాదారులపై చర్యలు చేపట్టరా?

పట్టణంలోని బీటీపీ, గౌడ లేఔట్, బళ్లారిరోడ్డు, మొలకాల్మూరు రోడ్డులోని విలువైన ప్రభుత్వ స్థలాలను కొందరు యథేచ్ఛగా కబ్జా చేస్తూ కంచెలు వేస్తున్నారు. ఈ విషయం పై ఇటీవల కొందరు స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేశారు. కబ్జాలపై సభ్యులు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే అంశంతోపాటు కబ్జాదారుల చెర నుంచి విముక్తి కల్పించేలా తీర్మానం చేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

పట్టణంలోని ఆయా వార్డుల్లో వీధి (ఎల్ఈడీ) బల్బులు వెలగక ప్రజలు చీకట్లోనే మగ్గుతున్నారు.


మున్సిపల్ కార్యాలయం

ప్రజావసరాలకు పెద్దపీట



ప్రజా అవసరాలకు పెద్దపీట వేస్తాం. గత సమావేశాల్లో చర్చించిన సమస్యలకు అధికారులు ఏమాత్రం పరిష్కరించారో చర్చిస్తాం. డంపింగ్‌యార్డు తరలించే విషయంపై చర్యలు చేపడతాం. వీధి లైట్లు, తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తాం. డ్రైనేజీ నదుపాయం కోసం రూ.20 కోట్లు మంజూరు చేయాలని కౌన్సిల్ తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతాం. ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం తప్పక చూపుతాం. అజెండాలో పొందు పరిచిన అంశాన్ని పరిశీలించి అమలయ్యేలా కృషి చేస్తాం. ప్రభుత్వ స్థలాల కబ్జాపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. మున్సిపల్, రెవెన్యూ అధికారులను సంయుక్తంగా పంపి ప్రభుత్వ స్థలాలు పరిరక్షిస్తాం. నేడు సమావేశం దృష్టికి వచ్చే ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తాం.

– పొరాళ్ల శిల్ప, మున్సిపల్ చైర్‌పర్సన్, రాయదుర్గం

క్లుప్తంగా

నేడు పురపాలక సంఘం సమావేశం

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పురపాలక సంఘంలోని కౌన్సిల్ హాల్‌లో 27న ఉదయం 10:30 గంటలకు కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశంలో పట్టణంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ప్రజా సమస్యలపై చర్చించనున్నట్లు చెప్పారు.

అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు


పదోన్నతిపై వెళ్తున్న జైనాబీని సన్మానిస్తున్న వైద్యాధికారులు

బొమ్మనహాళ్: సమాజంలో ఏ వృత్తి అయిన అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుందని పీహెచ్‌సీ వైద్యాధికారులు శ్రీలక్ష్మి, మల్లేశ్వరి అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో ఆరోగ్య కార్యకర్త జైనాబీ హెల్త్ సూపర్‌వైజర్‌గా ఉద్యోగోన్నతిపై యల్లనూరు పీహెచ్‌సీకి వెళ్తుండడంతో ఆమెను మంగళవారం సన్మానించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ యుగంధర్, హెల్త్ అసిస్టెంట్లు గోవర్ధన, శశికల, రమాదేవి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పనులు పూర్తి చేయండి

కణేకల్లు: ఉపాధిహామీ పనులు సకాలంలో పూర్తి చేయాలని డ్వామా పీడీ సలీంబాషా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారంపండ్స్, ఇంకుడు గుంతలు, రూఫ్ వాటర్ హార్‌వెస్టింగ్ స్ట్రక్చర్ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. మండలంలో కూలీల సంఖ్య 500కు మించకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన కూలీల సంఖ్య వెయ్యి దాటించాలన్నారు. ఉపాధి పనులపై అవగాహన కల్పించి కూలీలు పనులకు వచ్చేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, ఏపీఓ సుధాకర్, టెక్నికల్ అసిస్టెంట్లు నరసింహాచారి, సోమన్నగౌడ్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మలయనూరులో సవారమ్మ ఉత్సవం


అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న మహిళలు

కుందుర్పి: మండలంలోని మలయనూరు గ్రామంలో మంగళవారం గ్రామ దేవత సవారమ్మ ఉత్సవం ఘనంగా జరిగింది. ఉదయం అమ్మవారికి కుంభాభిషేకం, హోమం, కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలతో అమ్మవారి ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. రాత్రికి అమ్మవారిని వెండి పల్లకీ ఉంచి గ్రామోత్సవం నిర్వహించారు.

విత్తనశుద్ధితో తెగుళ్ల కట్టడి


కొర్రకోడులో కందికి సోకే తెగుళ్లపై అవగాహన కల్పిస్తున్న ఏఓ విజయకుమార్

కూడేరు: పంటలు సాగు చేసే ముందు విత్తనశుద్ధి చేస్తే తెగుళ్లు సోకకుండా అరికట్టవచ్చని ఏఓ విజయ కుమార్ తెలిపారు. మంగళవారం కొర్రకోడు, హంసాయపల్లి గ్రామాల్లో వ్యవసాయ, దాని అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడి సాధించడానికి అనుసరించాల్సిన పంటల సాగు విధానాలపై అధికారులు వివరించారు. భూసార పరీక్షలు చేయించుకొని పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని సూచించారు. కందికి సోకే తెగుళ్లు, వాటి నివారణా చర్యలపై వివరించారు. కార్యక్రమంలో ఉద్యానవన శాఖ నియోజకవర్గ అధికారి నెట్టికంటయ్య, వీహెచ్ఏ రాజకుమార్, ఏపీసీఎస్ఎఫ్ ఐసీఆర్‌పీ సిబ్బంది పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

కళ్యాణదుర్గం రూరల్: కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగమణి కోరారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. జిల్లా అధ్యక్షురాలు నాగమణి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల, ఏపీ రైతు సంఘం జిల్లా నా యకులు బీహెచ్ రాయుడు మాట్లాడారు. జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్, సీఐటీయూ నాయకులు మల్లికార్జున, రంగనాథ్, రంఘు, రా ము, రాధ, ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, వంశీ, మున్సిపల్ కార్మికులు, హమాలీ కార్మికులు, శ్రీరామరెడ్డి, సత్యసాయి కార్మికులు పాల్గొన్నారు.

56,786 హెక్టార్లలో డ్రిప్ పరికరాలకు రిజిస్ట్రేషన్

- ఏపీఎంఐపీ ఏపీడీ ఫిరోజ్‌ఖాన్


డ్రిప్ పరికరాలు, వాటి వినియోగంపై వివరాలు తెలుసుకుంటున్న ఏపీఎంఐపీ ఏపీడీ ఫిరోజ్‌ఖాన్

వజ్రకరూరు: జిల్లాలో ఏపీఎంఐపీ ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ పథకం కింద ఇప్పటి వరకు 40,873 మంది రైతులు 56,786 హెక్టార్లలో డ్రిప్, స్ప్రింక్లర్ల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఏపీఎంఐపీ ఏపీడీ ఫిరోజ్‌ఖాన్ తెలిపారు. మంగళవారం మండలంలో ఏపీఎంఐపీ ఏపీడీ ఫిరోజ్‌ఖాన్ విస్తృతంగా పర్యటించారు. వజ్రకరూరుకు చెందిన సున్నపు రాళ్ల వెంకట్రా ముడు,వేణు గోపాల్, వెంకట అరుణ పొలాల్లో అమర్చిన డ్రిప్ పరికరాలను ఏపీడీ పరిశీలించారు. అనంతరం గంజికుంటలోని రైతుసేవా కేంద్రాన్ని సందర్శించి, పథకం అమలుపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఏపీడీ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 451 రైతు సేవా కేంద్రాల పరిధిలో 40,873 మంది రైతులు 56,786 హెక్టార్లలో డ్రిప్, స్ప్రింక్లర్ల కోసం ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. వజ్రకరూరు మండలంలో 395 మంది రైతులు 518 హెక్టార్లకు రైతు సేవా కేంద్రం అధికారులు ప్రిలిమినరీ ఇన్‌స్పెక్షన్ చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల అధికారులు ఈనెల 30లోపు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతుల పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారన్నారు. కార్యక్రమంలో ఏఓ మధుకర్, ఎంఐఏఓ విజయ్‌భాస్కర్, జైన్ కంపెనీ డీలర్ రామసుబ్బయ్య, వీహెచ్ఎ కృపా పాల్గొన్నారు.

తప్పుడు కథనాలు తగదు

డి హీరేహాళ్ (రాయదుర్గం): 'తనతోపాటు కణేకల్లు చిక్కన్న రాజీనామా చేశారని తమ మనోభావాలు దెబ్బతినేలా పత్రికల్లో తప్పుడు కథనాలు రాయడం తగదని' డీహీరే హాళ్ వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ ఎం. వన్నూర్‌స్వామి మంగళవారం ఓ ప్రకటనలో ఖండించారు. ఊపిరి ఉన్నంత వరకూ వైఎస్ జగన్ వెంటే నడుస్తామని, వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. తమ మనోభావాలు దెబ్బతినేలా రాజీనామా చేశామని దుష్ప్రచారం చేయడం, అవాస్త వాలు చెప్పడం సరికాదన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసేందుకు వెళ్తే అపాయింట్ మెంట్ ఇవ్వలేదంటూ వక్రీకరించి రాయడం సరికాదన్నారు. తమతో సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి బలవంతంగా రాజీనామా చేయించలేదన్నారు. రాబోవు రోజుల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్‌సీపీని తిరిగి అధికారంలోకి తెచ్చేలా కృషి చేస్తామన్నారు.

నేమకల్లు అంజన్నకు వెన్నతో అలంకరణ


వెన్న అలంకరణలో నేమకల్లు ఆంజనేయస్వామి

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన నేమకల్లు ఆంజనేయస్వామి వెన్న అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీక మాసం చివరి మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు అనిల్‌కుమార్ స్వామి, సంతోష్‌కుమార్ స్వామి ఆధ్వర్యంలో కుంకుమార్చన, పంచామృతాభిషేకం, ఆకుపూజ, అర్చనలు, అభిషేకాలు చేశారు. కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి స్వామిని దర్శించుకున్నారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులకు అన్నసంతర్పణ జరిగింది.

వాహనాల తనిఖీ

వజ్రకరూరు: మండల కేంద్రంలోని గుంతకల్లు – ఉరవకొండ ప్రధాన రహదారిలో ఎస్ఐ నాగస్వామి ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం తనిఖీలు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు నిబంధనలు తప్పక పాటించాలన్నారు. అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పేకాట స్థావరంపై దాడులు

శెట్టూరు: మండలంలోని ఐదుకల్లు పరిసరాల్లో రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. మంగళవారం ఎస్ఐ రాంభూపాల్ తన సిబ్బందితో కలిసి దాడి చేశారు. దాడిలో 9 మందిని అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.13,950 నగదు, రెండు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని కామక్కపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మల్లికార్జున (50) అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తలారి రంగయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

భూసమస్యలు పరిష్కరించండి

కూడేరు: రెవెన్యూ రికార్డు మేరకు భూసమస్యలకు పరిష్కార మార్గం చూపాలని తహసీల్దార్ మహబూబ్ బాషా సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం చోళసముద్రం, కూడేరు, మరుట్ల, కలగళ్లతో పాటు మరి కొన్ని గ్రామాల రైతులు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి తహసీల్దార్‌ను కలిసి అర్జీలు ఇచ్చారు.

వరి కోతలు వాయిదా వేసుకోండి


'పొలం పిలుస్తోంది'లో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏఓ శ్రవణ్‌కుమార్

కణేకల్లు: వరికోతలు చేస్తే తుఫాన్ ప్రభావంతో పంటలు దెబ్బతినే అవకాశముందని, రైతులు వారం రోజుల పాటు వాయిదా వేసుకోవాలని కణేకల్లు ఏఓ శ్రవణ్‌కుమార్ తెలిపారు.మంగళవారం మండలంలోని జక్కలవడికి, బెణికల్లు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం జరిగింది. ఏఓ రైతులనుద్దేశించి మాట్లాడారు. తుఫాన్ దృష్ట్యా రైతులు ఇప్పట్లో వరికోతలు చేయొద్దని సూచించారు. రబీలో బోర్ల కింద వేరుశనగ సాగు చేసే రైతులకు 40 శాతం సబ్సిడీతో విత్తనాలిస్తామని, అవసరమైన రైతులు ఆర్ఎస్‌కేలో నమోదు చేసుకోవాలన్నారు. సబ్సిడీ పోనూ క్వింటా వేరుశనగకు రూ.5,760 చెల్లించాలన్నారు. మండలానికి 150 క్వింటాళ్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. చెప్పారు. వర్షాధార ప్రాంత అభివృద్ధి పథకం కింద ప్యాక్ హౌస్, మల్టీక్రాప్ త్రెషర్ మిషన్లకు గరిష్టంగా రూ.2లక్షల వరకు సబ్సిడీ ఇస్తామన్నారు. వరికొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, మద్దతు ధర కల్పించాలని రైతులు ఏఓ దృష్టికి తీసుకెళ్లారు.

అంబేడ్కర్ ఆశయాలు కొనసాగిద్దాం




కళ్యాణదుర్గం, కుందుర్పి, కంబదూరులో అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


ఉరవకొండలో నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కళ్యాణదుర్గం రూరల్: రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దామని మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం రంగయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు అయ్యిందని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, దిశ ప్రొటక్షన్ జిల్లా ప్రెసిడెంట్ వైఎస్సార్‌సీపీ నాయకురాలు చందన శివాజీ, మున్సిపాల్ చైర్మన్ రాజ్‌కుమార్, పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, జెడ్పీటీసీ బొమ్మన్న, రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి షేక్షా, ఎంపీపీ చంద్రశేఖర్, మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, సర్పంచులు చంద్రనాయక్, హనుమంతు, మల్లి, దొణస్వామి, బిక్కిహరి, గోళ్ల సూరి, తిరుమల వెంకటేశులు, బోరంపల్లి రామిరెడ్డి, కిరిటీ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: స్థానిక తహసీల్దార్ కార్యాలయం, కేజీబీవీ, పలు పాఠశాలలు, వెలుగు కార్యాలయం, నేమకల్లు గ్రామ సచివాయాల్లో ఆర్డీఓ వసంతబాబు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ దాస్‌నాయక్, ఏఓ సాయికుమార్, ఈఓపీఆర్‌డీ దాస్, కేజీబీవీ ఎస్ఓ కమలమ్మ, ఏపీఎం రామకృష్ణ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం మహోన్నతమైనది

కంబదూరు: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుద్దెళ్ల నాగరాజు, జిల్లా కమిటీ సభ్యుడు నీలి శంకరప్ప, యువజన నాయకుడు బీమేష్ , కోఆప్షన్ మెంబర్ ఫయాజ్, ఎంపీటీసీలు సోమశేఖర్, మల్లేష్, నాయకులు విల్సన్, మల్లూరి వెంకటేశులు, డాక్టర్ బొమ్మయ్య, చంద్ర, బేల్దారి హనుమంతరాయుడు, వడ్డే అంజి, దాదు, అలీ, రామస్వామి, గోపి, రాజు, ఈడిగ హరీష్, మారుతి, మల్లికార్జున, క్రాంతి, వెట్టి నారాయణ ప్ప, వెట్టి జయరాములు, ఆకుల నరసింహప్ప, ప్రవీణ్ పాల్గొన్నా రు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ఉరవకొండ: పట్టణంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి, క్లాక్‌టవర్ వద్దనున్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సీపీ వీరన్న, ఎంపీపీ నరసింహులు, పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు బసవరాజు, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రిస్వామి, మాజీ జడ్పీటీసీ సింగాడి తిప్పయ్య మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఓబన్న, మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, ఎంపీటీసీ ఈడిగ ప్రసాద్, పార్టీ నాయకులు కమ్మటి రామాంజనేయులు, శేఖర్, చిన్న భీమా, ఆసీఫ్, నిమ్మల వెంకటరమణ, బాషా, హనమంతు, కరూర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సర్పంచ్ మారుతేశ్వరీ, మాజీ మార్కెట్ యార్డ్ సభ్యుడు లింగప్ప, ఈ.రాము, మర్చంట్ గోపాల్, మాజీ సర్పంచ్ కరిగానిపల్లి తిప్పేస్వామి, ఎలక్ట్రీషియన్ నాగేంద్ర, కరిగానిపల్లి రాజు, నాగలక్ష్మీ, నారాయణస్వామి పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకులు ఏసేప్, దేవపుత్ర, ఆనంద్, ఎమ్మార్పీఎస్ నాయకులు మారెన్న, అంబేడ్కర్ యువత ఈశ్వర్, ఆదిమూర్తి, శాంబాబు, ఆనంద్, చంద్ర, ఆర్డీటీ నాగరాజు, ఎర్రిస్వామి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: రాజ్యాంగ పరిరక్షణ అందరి కర్తవ్యమని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి పేర్కొన్నారు. మంగళవారం చోళసముద్రంలో ప్రాథమికోన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం జరుపుకున్నారు. ఏపీఓ తులసీ ప్రసాద్, ఇంజనీర్ రవికుమార్, ఉపాధ్యాయులు, నాయకులు మల్లికార్జున, కుంటెన్న, నాగరాజు, రామాంజనేయులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం జరుపుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, నాయకులు పోస్ట్ రామకృష్ణ, ఎమ్మెస్ రాయుడు, నాగరాజు, దేవిలాల్, వన్నూరుస్వామి, మారుతి, యువరాజు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

రాయదుర్గంటౌన్: రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ శ్రీనివాసయాదవ్, కౌన్సిలర్లు శారదాదేవి, పద్మజ, పొరాళ్ల గోవిందరాజులు, వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, గోల్డ్ ఇస్మాయిల్, గోనబావి నిజాముద్దీన్, రామాంజనేయులు, మున్సిపల్ డీఈ రవిప్రకాష్‌నాయుడు, మెప్మా టీఎంసీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ గొప్ప దార్శనికుడు

కణేకల్లు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గొప్ప దార్శనికుడని డ్వామా పీడీ సలీం తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.డ్వామా పీడీ, ఎంపీడీఓ పీడీ శ్రీనివాసులు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఏపీఓ సుధాకర్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ చిక్కణ్ణ, టీఏలు నరసింహాచారి, సోమన్నగౌడ్, హరినాథ్ పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలో రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. తహసిల్దార్‌నయాజ్ అహమ్మద్, డీటీ నరేష్, ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బెంజిమెన్, జేవీవీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, రీసర్వే డీటీ కేశవరెడ్డి, ఎంఈఓ ఎర్రిస్వామి, విశ్రాంత ఎంపీహెచ్ఈఓ ఖాజాపీరా, వీఆర్వోలు, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు. బీసీ బాలుర వసతి గృహం, సచివాలయంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు, విద్యార్థులు, సర్పంచు మోనాలిసా, గ్రామకార్యదర్శి మల్లయ్య, వార్డుసభ్యులు ,సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ చూపిన మార్గంలో నడుద్దాం

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం: రాజ్యాంగం ప్రతి పౌరుడికీ స్వేచ్ఛ, హక్కులు తెచ్చిపెట్టిందని, అంబేడ్కర్ చూపిన మార్గంలో మనమందరం నడుద్దామని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. రాజ్యాంగకర్త అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈసందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అంబేడ్కర్ ఆశయాలకనుగుణంగా సాగిందన్నారు. పేదలకు ఇంటివద్దకే సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు.


నేమకల్లులో..


కణేకల్లులో పాల్గొన్న డ్వామా పీడీ సలీంబాసా, సిబ్బంది


వజ్రకరూరులో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించిన దృశ్యం

పేదల అభ్యున్నతికి ఆర్డీటీ కృషి

కుందుర్పి: పేదల అభ్యున్నతికి ఆర్డీటీ కృషి చేస్తోందని ఆర్డీటీ ప్రతినిధి శ్రీనాథ్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఎన్.వెంకటంపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఆర్డీటీ దత్తత తీసుకుంటున్నట్లు తెలిపారు. వెంకటంపల్లి గ్రామంలో ఐదుగురితో కూడిన ఆర్‌డీటీ బృందం కంబదూరు ఐసీడీఎస్ సిబ్బందితో కలసి దత్తత తీసుకునే అంశంపై గ్రామస్తులతో అవగాహన కల్పించింది. సెంటర్ అభివృద్ధితో పాటు చిన్నారుల విద్యాభివృద్ధి తదితర అన్ని వసతులు ఆర్డీటీ సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మీదేవి,మహిళా పోలీస్ స్వప్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతి

బొమ్మనహాళ్: మండల కేంద్రమైన బొమ్మనహాళ్‌కు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు పయ్యావుల ఆంజనేయులు (57) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఆంజనేయులు మృత దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.

ఉర్దూ స్కూల్ భవనాల సమస్య తీరింది!

- వైఎస్సార్‌సీపీ హయాంలో 'నాడు–నేడు' కింద స్కూల్‌కు రూ.1.15 కోట్లు మంజూరు
- ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్న అధికారులు


నూతనంగా నిర్మించిన ఉర్దూ హైస్కూల్ అదనపు భవనాలు

కణేకల్లు:వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేయడంతో కణేకల్లు ఉర్దూ హైస్కూల్‌కు భవనాల సమస్య తీరింది. కణేకల్లులో ఉర్దూ హైస్కూల్ సుమారు 25 ఏళ్ల క్రితం ప్రారంభమైంది. అప్పటి నుంచి స్కూల్‌కు పక్కా భవనాలు లేవు. దీంతో ప్రైమరీ స్కూల్ భవనాల్లో హైస్కూల్ కొనసాగేది. గతంలో పాలకులు ఈస్కూల్‌పై ఏమాత్రం పట్టించుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రెండో విడత 'నాడు–నేడు' కింద ఉర్దూ హైస్కూల్ అదనపు గదుల నిర్మాణంతో పాటు వంట గది, మరుగుదొడ్లు, ప్రహరీ పాటు 10 కాంపోనెంట్స్ కోసం రూ.1.15 కోట్లు మంజూరు చేసింది. దీంతో పనులు పూర్తయ్యాయి. విద్యాధికారులు స్కూల్ భవనాల ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఉర్దూ స్కూల్‌కు భవనాల సమస్య తీరడంతో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు అప్పటి సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.